- నీటి కొరతతో 300 బత్తాయి చెట్ల నరికివేత
- సెల్ఫీ తీసుకున్నా జీఎస్టీ వేస్తారేమో: స్టాలిన్
- కొత్త రాజ్యాంగం తెస్తాం: బీజేపీ ఎంపీ లల్లూసింగ్
- జాబ్ మార్కెట్‌లో 'డ్రైప్రమోషన్' ట్రెండ్
- బైజూస్ ఇండియా సీఈవో రాజీనామా

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




## పెట్రో ధరలకు రెక్కలు?

చమురు మార్కెట్‌పై ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతల ప్రభావం

బ్యారెల్ 100 డాలర్లకు చేరుతుందని అంచనా › 10


మంగళవారం TUESDAY 16.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 312 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

మంగళవారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి పగలు 1-24 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: పుష్యమి తెల్లవారుజామున 5-16 వరకు. వర్జ్యం: ఉదయం 11-48 నుంచి పగలు 1-33 వరకు. రాహుకాలం: పగలు 3-22 నుంచి సాయంత్రం 4-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-29 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం రాత్రి 11-05 నుంచి రాత్రి 11-51 వరకు. అమృతకాలం: రాత్రి 10-16 నుంచి రాత్రి 12-00 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




• వడ్ల కాంటా పెడ్తలేరు!

ఐదురోజులుగా పడిగాపులు పడుతున్నా తమ ధాన్యాన్ని కొనడం లేదని, ముఖ్యమంత్రి చెప్పినా మద్దతు ధర దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ సోమవారం జనగామ మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన రైతులు

# సీఎం చెప్పినా కొంటలేరు

### జనగామ మార్కెట్‌లో తొలగని ధాన్యం ప్రతిష్ఠంభన

ఐదు రోజులుగా రైతుల పడిగాపులు.. పేరుకుపోయిన 40 వేల బస్తాలు

పేరుకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు.. మద్దతు ధరకు కొన్నది 2వేల బస్తాలే

కడుపు మండిన రైతన్న.. మార్కెట్ కార్యాలయం ముందు మళ్లీ ఆందోళన

జనగామ, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ మార్కెట్లలో రైతులకు జరుగుతున్న దగాపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించకపోతే కఠినచర్యలు ఉంటాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరికలు జారీచేసినా పరిస్థితి మారలేదు. రైతుల కష్టాలు తీరడం లేదు. వ్యవసాయ మార్కెట్లలో అదే దగా.. అదే దోపిడీ కొనసాగుతున్నది. దీంతో కడుపు మండిన రైతులు మళ్లీ మళ్లీ ఆందోళనలకు దిగుతున్నారు. ఇందుకు తిరుగులేని ఉదాహరణ జనగామ వ్యవసాయ మార్కెట్‌లో జరుగుతున్న తతంతగం. ఇటీవల జనగామ మార్కెట్‌లో ధాన్యానికి మద్దతు ధర దక్కడం లేదంటూ రైతులు ఆందోళనకు దిగారు. దీంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు జరుగుతున్న అన్యాయాలను 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో 'ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై రైతుల కష్టాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల › 5వ పేజీలో

### నా నంబర్ ఎప్పుడొస్తదో!

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు

ఎమ్మెల్యే సిఫారసు చేసినవాళ్లకే కొనుగోలు కేంద్రాలు

వడ్ల కొనుగోళ్లు అంతంతే.. కొన్నా పడని డబ్బులు

ముందస్తు చెల్లింపుల పేరుతో వ్యాపారుల టోకరా › 5

### మంత్రి ఉత్తమ్ కోతలు!

రాష్ట్రంలో వడ్ల కొనుగోళ్లు, ధాన్యం టెండర్లపై పాతపాటే

పౌరసరఫరాల సంస్థ అప్పులపై భిన్నప్రకటనలతో అభాసుపాలు

అప్పు 58 వేల కోట్లుందన్న కమిషనర్.. 5 వేల కోట్లేనన్న మంత్రి

కొన్న ధాన్యాన్ని లోడెత్తకపోవడంపై జవాబు దాటవేత › 5

## మెతుకుసీమలో నేడు కేసీఆర్ సభ



మెదక్, జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్లలో ఎన్నికల శంఖారావం

సుల్తాన్‌పూర్ వేదికగా ప్రజాఆశీర్వాద సభ

గులాబీదళంలో కదనోత్సాహం › 2


## దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

స్పీకర్ కార్యాలయం, న్యాయశాఖ కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘానికీ జారీ


అనర్హత వేటు వేయాలంటూ దాఖలు చేసిన బీఆర్ఎస్ పిటిషన్‌పై వాదనలు

ప్రతివాదులకు నోటీసులిచ్చిన హైకోర్టు

సభాపతికి విడిగా నోటీసులిచ్చేందుకు నో



హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ చిహ్నంపై ఖైరతాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా అనర్హత వేటు వేయలేదని పిటిషనర్ పేర్కొనడంతో హైకోర్టు ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న నాగేందర్, న్యాయ శాఖ కార్యదర్శి, స్పీకర్ కార్యాలయం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. స్పీకర్‌కు మాత్రం నోటీసు ఇచ్చేందుకు › 2వ పేజీలో






### సెల్ఫీ తీసుకున్నా.. లూటీ చేస్తున్నరు!

ఫొటోలోని చేతివేళ్లతో నకిలీ వేలిముద్రల తయారీ

వాటితో బ్యాంకు ఖాతాలు సిమ్‌కార్డులు, ఫోన్లు హ్యాక్ › 8

### ఇచ్చంపల్లి వద్దే బరాజ్ నిర్మాణం

తెలంగాణ అభ్యంతరాలు పట్టించుకోని కేంద్రం

ఎన్నికల వేళ హడావుడిపై నిపుణుల అనుమానాలు › 5

### అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు ప్రారంభం

జూన్ 29 నుంచి యాత్ర మొదలు › 7










## అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎన్నడూ గౌరవించలే

- మొదటినుంచీ ఆ పార్టీ తీరే అంత
- బాబాసాహెబ్ విగ్రహానికి నివాళులేవి?
- ప్రజలు రాకుండా గేటుకు తాళాలేస్తరా?
- ఇంతకంటే అవమానం ఉంటదా?
- ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్



హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడమంటే దేశ ప్రజలను, భారత రాజ్యాంగాన్ని అవమానించడమేనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ తీరే అంత అని, మొదటి నుంచి అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చిందని విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పుడూ అంబేద్కర్‌ను గౌరవించలేదని, ఎన్నికల్లోనూ ఆయనను ఓడించారని గుర్తుచేశారు. అంబేద్కర్ › 3వ పేజీలో

• జనం పక్షాన జలదీక్ష



కర్ణాటక నుంచి 5 టీఎంసీల నీళ్లు తెచ్చి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ గద్వాలలో జలదీక్ష చేపట్టిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేస్తున్న బీఆర్ఎస్ నేతలు హరీశ్, శ్రీనివాసగౌడ్, విజయుడు, ఆర్ఎస్ ప్రవీణ్ తదితరులు

## ఓట్ల కోసం మళ్లీ మోసం

### ఎన్నికల కోసమే రేవంత్ హామీల నాటకం

బీఆర్ఎస్‌కు భయపడే రుణమాఫీ ప్రకటన

అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆగస్టు 15..

ఈ ఎన్నికలయ్యాక ఇంకేం తేదీ చెప్తారో..!

కాంగ్రెస్‌పై మాజీ మంత్రి హరీశ్ ధ్వజం

రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కొత్త హామీలు ఇస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని ఆయన › 3వ పేజీలో

## ఒకేరోజు మూడు ఏసీబీ కేసులు

### అవినీతి నిరోధకశాఖ దూకుడు

25 వేలతో పట్టుబడిన ఆసిఫాబాద్ ఎస్సై

30 వేలతో హుజూరాబాద్ డిపో మేనేజర్

18 వేలతో చిక్కిన నల్లగొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్

ఆసిఫాబాద్ టౌన్/నీలగిరి/ఎల్కతుర్తి, ఏప్రిల్ 15: రాష్ట్రంలో సోమవారం ఒక్కరోజే ఏసీబీ అధికారులు మూడుచోట్ల దాడులు నిర్వహించారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన నిందితుడికి స్టేషన్ బెయిల్‌తోపాటు వాహనం ఇచ్చేందుకు రూ.25 వేల లంచం తీసుకుంటూ ఆసిఫాబాద్ ఎస్ఐ రాజ్యలక్ష్మి ఏసీబీ అధికారులకు చిక్కింది. ఫార్మసీకి లైసెన్స్ ఇచ్చేందుకు రూ.18 వేలు లంచం తీసుకుంటూ › 8వ పేజీలో

## 112 రోజుల్లో.. 50 దాడులు

### లంచగొండుల గుండెల్లో రైళ్లు

సగటున 3 రోజులకో ప్రభుత్వ ఉద్యోగి వలలో..

అవినీతిపరుల భరతం పడుతున్న కొత్త బాస్

వచ్చీ రావడంతోనే పెద్ద తిమింగలాలకు ఎర › 8

24 గంటలు అందుబాటులో ఏసీబీ కాల్‌సెంటర్



## రోజుకు 100 కోట్లు

దేశవ్యాప్తంగా ఎన్నికల సోదాల్లో భారీగా పట్టుబడుతున్న నగదు, మద్యం

45 రోజుల్లో రూ.4,650 కోట్లు సీజ్

2,069 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత › 7

వివరాలు వెల్లడించిన ఎన్నికల సంఘం



## ఈసారి సమృద్ధిగా వానలు

రుతుపవన సీజన్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం

వాతావరణ శాఖ అంచనా.. క్రమంగా క్షీణిస్తున్న ఎల్‌నినో

వర్షాలకు అనుకూలంగా మారనున్న లానినా పరిస్థితులు › 7

### పది రోజులు రాష్ట్రంలో వర్షాలు

తర్వాత మళ్లీ ఎండల తీవ్రత: హైదరాబాద్ వాతావరణ శాఖ › 2